# హరిప్రియ

మాదిరెడ్డి సులోచన

తెల్లని మల్లెపువ్వులాంటి దుస్తులతో పాలరాతి బొమ్మలా నిల్చున్న ప్రియంవదనుచూచి 'నేను కన్నకూతురేనా, ఈ అందాల బొమ్మ' అని క్షణం యోచించింది జానకమ్మ. అదేం గమనించని కూతురు ఉత్తరం చదవటంలో లీనమయింది.

"ప్రియా! యెక్కడినుండే ఉత్తరం?"

"అక్కయ్యదగ్గరనుండి వచ్చిందమ్మా."

"అలాగా, ఏం రాసింది?" కుతూహలంగా అడిగింది.

"ఇంకేం రాస్తుంది. వాళ్ళాయన భోగోతం. ఏదో ప్రమోషన్ వచ్చిందిట. దీపావళికి నన్ను రమ్మంది. నెల రోజులు సెలవుపెట్టి తన స్వీట్ హోమ్‌ను చూడాలిట." పెదవులు బిగబట్టి నవ్వింది.

"నవ్వెందుకే? వెళ్ళరాదూ!" దాన్లో అన్నయ్యను చూచిరావచ్చు.

"పండక్కి నీదగ్గరుండకుండా, వెళ్ళమంటున్నావ్?" చిలిపిగా నవ్వింది.

"అవునే నీవు నాదగ్గర లేకపోతే హాయిగా ఉండదూ! చిన్నదానికని గారాభంచేస్తే బాగానె గడ్డిపెడుతున్నావ్." చిన్నబుచ్చుకుందామె.

"అంతలోనే కోపమా!" నాకు యెక్కడికీ వెళ్ళాలని లేదమ్మా.

"సరే." నిట్టూర్చిందామె.

"ప్రియంవద రామనాధం, జానికమ్మల ఆఖరు సంతానము. పెద్ద కూతురు అనసూయ పెళ్ళయి హైదరాబాదులో ఉంటుంది. తరువాతవాడు మోహన్ ఆచేదే పెళ్ళి అయి వరంగల్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్నాడు. ఆఖరుది ప్రియంవద. ఆధునిక భావాలు జీర్ణించుకుని. అనాదిగా స్త్రీకి జరుగుతున్న అన్యాయం అరికట్టాలని తాపత్రయం.

"పనిమనిషి రాకపోతే పనంతా నువ్వే చెయ్యాలా! నాన్న చేస్తేనే? నాన్నలా కేకలేస్తే ముద్దులా ఊరుకుం

టావేం ?" యెప్పుడు తల్లిని అడిగితే, నవ్వి ఊరుకునేది జానకమ్మ.

"అక్కయ్య నీకు ఆసిసేంకాదు. పెద్ద దర్జా ! తలకు నూనె రాయాలి. బూట్లకు పాలిష్ చేయాలి. గుడ్డిగుర్రంలా సోమరితనం పెంచుకోకపోతేనేం ?" బావతో వాదం వేసుకుంటే, అతనికి కోపం వచ్చినా, నవ్వేవాడు.

ఈ దర్పం యెన్నాళ్ళో చూడనూ ? పెళ్ళికానియ్యి."

"ఏం చూస్తారులెద్దూ ! అది పెళ్ళి చేసుకోదట." అంది అనసూయ చెల్లెలి వంక చూస్తూ.

"అదంతా ఇప్పటిమాటలే అనూ. జడలు తిరిగిన ఆడారు జోడు దొరికితే పోలేరూ...."

"చూద్దుగాని. అసు కవిత్వం ఆపండి." తీక్షణంగా చూచింది.

"చూద్దుగాని ఒళ్ళంతా స్వార్థం నింపుకున్న పురుషుల్ని పెళ్ళాడతానేమో...."

"అయితే స్త్రీనే పెళ్ళాడు, గుడ్ గాడ్ ! ఆడది అరుస్తుంటే పోనీలే రేడియో వింటున్నామనుకుందామని మొగాడు కాబట్టి ఊరుకుంటున్నాడు. ఆడది మొగడుగావస్తే, పిగపట్ల భాగోతమే...."

"చాల్లెండి. మీ మొగవారి గొప్పలు ఏం నాకు చెప్పొద్దు." అలాంటి వాదనలు విన్నప్పుడు దీని పెళ్ళి యెలా చేస్తానురా బాబూ అనుకుని పుట్టెడు దిగులుపడ్డాడు రామనాథం.

కాలేజి కుర్రాళ్ళను చూస్తే మంట. వారితో యెప్పుడు చిరచిరలాడుతూనే ఉండేది. 'అందమైన బొమ్మకు రాతి హృదయం పెట్టావేం బ్రహ్మయ్యా !' అని కుర్రాళ్ళు వాపోయారు. కాస్త కవిత్వము ఆరాధన వెల్లడించిన యువ తెలుగు లెక్చరరు, ఏమయిందో గాని కన్యకాదిది కోడెత్రాచు అంటూ తన డైరీలో రాసుకున్నాడంటారు. స్నేహితురాళ్ళు పురుష ద్వేషిని అని పేరుపెట్టుకున్నారు. యెవరిని లెక్క చేయక ఎమ్ ఏ. డిగ్రీ పుచ్చుకుంది. ఆయేడు పెళ్ళి చేద్దామనుకున్న తల్లిదండ్రులకు ఖచ్చితంగా తన అభిప్రాయము చెప్పింది. తన వివాహ ప్రసక్తితెస్తే శాంతినికేతన్ వెళ్ళిపోతానని. మంచో, చెడో కళ్ళెదుట ఉంటుందని కిమ్మనలేదు. లెక్చరరుగా ఉద్యోగంలో చేరింది. కూతుర్ని ఏమనలేక కొడుక్కు పెళ్ళి చేశారు. నాల్గు రోజులు మామూలుగా గడిచిపోయాయి. ఒంటరితనము, ఒకే రకమైన కార్యక్రమాలతో విసిగిపోయింది. తల్లి దినమంతా పనిచేసి అలసటగా పడుకుంటుంది. పుస్తకాలు చదివి, చదివి విసుగెత్తిపోయింది.

"అమ్మా ! అన్నయ్యదగ్గరకు వెళ్తానే." అన్నది.

"నీ యిష్టం. వెళ్ళమంటేవెళ్తావా? ఉండమంటే మానుతావా ?"

"పోమ్మా విష్ఠూరము." ముద్దుగా నవ్వింది. ఈ ముద్దరాలి అందం వృథాగా పోతుందని ఆమె బాధ.

గారాల కూతురు కోరటం ఏమి, నిమిషాలమీద ప్రయాణానికి ఏర్పాట్లు జరిగాయి. మోహన్‌కు టెలిగ్రామ్ యిచ్చారు. బండి యెక్కించి జాలిగా చూచారు తల్లిదండ్రులు.

"అర్థరాత్రి ప్రయాణం యెలా వెళ్తావో!"

"నేనేం చిన్నపిల్లనా ? పిలుంటే అక్కయ్యదగ్గరకు వెళ్తాను."

"పీతెందుకులేదు. నీ మనసుండాలే కాని."

"అలాగ వెళ్తాను సరా." నవ్వుతూ చెయ్యి ఊపింది. బండి బెజవాడ వదిలి వరంగల్ చేరుకునేసరికి రాత్రి ఒంటిగంటన్నర అయింది.

"ఇదిగో ప్రియా...." దూరంగా చెయ్యూపుతూ వస్తున్నాడు మోహన్.

"అన్నయ్యా." దిగింది. ఇద్దరూ స్టేషన్ బయటికి వచ్చారు. అకస్మాత్తుగా ఏదో గుర్తుకు వచ్చింది.

"వదినేది అన్నయ్యా ?"

"ఇంటిదగ్గరే ఉందమ్మా."

"ఓహో ! బురఖా కాబోలు" వెక్కిరించింది.

"బురఖా కాదు ఏంకాదు. తనకీ మధ్య ఒంట్లో బావుండటములేదు. చల్లగా ఉంది గాలి."

"నాకు తెలియదూ! భార్య అనేది బానిస కాబట్టి ఇంట్లో పడివుండాలి. యెందుకురా డిగ్రీలు కాల్చివేయటానికి." ఇదివరకులా ఊరుకోలేదు మోహన్.

"సరే. మీ వదినను నా గురించి అడిగి, మరీ కాల్చేద్దూ." ఇద్దరు ఇల్లు చేరినారు.

"బావున్నారా వదినా!" ఆప్యాయంగా ఆదరిస్తూ చేయి పట్టుకుంది రాధిక. ప్రియంవద కన్నా చిన్నదే వయసులో.

"రాధీ! అర్జెంటుగా నాకో క్యారెక్టరు సర్టిఫికెట్.... అంటే మొగాడినై యుండి ఏమేమి బాధిస్తున్నానో, సుఖ పెడుతున్నానో రాసి మాచెల్లెలికివ్వు. లేకుంటే నా డిగ్రీలు పోతాయి."

"యెగిరి పోతాయా?" అందరూ నవ్వారు.

"నిజంగా. నీవు యెలా పిలవుతున్నావ్ రాధికా! అమ్మా, నాన్నా జ్ఞాపకం వస్తారు కదూ. అలాంటప్పుడు ఆడవాళ్ళు యెప్పుడు పుట్టింటిని తలుచుకుంటారని అన్నయ్య కసురుకుంటారుకదూ.... సారి వదినా అనాలి కాబోలు."

"పరవాలేదు. మనము పేర్లతో పిలుచుకో వచ్చు. మీ అన్నయ్య చాలా మెత్తనివారు.... అమ్మో ఈ పూట పొగిడేస్తే రేపు నెత్తి కెక్కుతారు. తరువాత చెప్తాను." కొంటెగా భర్త వంక చూచింది.



"మీవదిన తల నెత్తిని నౌబహార్ పహాడ్ అయికుందిలా ఉంది కాస్త హార్లిక్స్ కలిపి మాకిస్తే ధన్యులము."

"కాస్తేం కర్మ కప్పు నిండా యిస్తాను. ముగ్గురు హార్లిక్స్ తాగి పడుకున్నారు. రాధిక ప్రియ మంచంలో చోటుచేసుకుంది. మోహన్ వాలుకుర్చీలో పడుకున్నాడు. కబుర్లకంటేలేదు ప్రియంపద అన్నకు బుద్ధిచెప్పాలి, వీలయితే స్త్రీ స్వాతం

త్రము గురించి, అన్యాయము గురించి ఓలెక్చర్ యివ్వాలనుకుంది. అలాంటి అవకాశమే రాలేదు. ఒకరినొకరు మన్నిస్తూ, ఒకరు కోపంగా ఉన్నప్పుడు రెండోవారు నవ్విస్తూ చాలా ఆనందంగా గడిచి పోతుంది. తనను మభ్యపెట్టటానికి నటిస్తున్నారేమో అనుకుంది. ఆరాత్రి మంచి నీళ్ళు తెచ్చుకుందామని పోతుంటే రాధమ్మ గొంతువినిపిస్తుంది. "ఇంకా- పదిరూపాయలు పనిమనిషికిచ్చాను." లెక్కలు చెబుతుంది. "నాకెందుకు రాదీ. ఫైనాన్స్. మినిష్టరీ యిచ్చాము చేతులు దులుపుకున్నాం." పరిహాసంగా నవ్వాడు.

"డెఫిషిట్ బడ్జెట్ ఫైనాన్స్ మినిష్టరి పర్గలేదే సార్."

"బ్యాంక్ నుండి ఫారన్ ఏయిడ్ గ్రాంట్ చేస్తాం." ఇద్దరూ నవ్వుకున్నారు. ఆక్షణంలో తనకేదో వెల్తి అనిపించింది. ఆలోచిస్తూ అలస్యంగా నిదురబోయింది. యెనిమిది దాటాక పనిమనిషి తచ్చిలేపితే లేచింది.

"రాధమ్మగారు పదిపోయారమ్మా." చంగున లేచి బయటికి వచ్చింది. తలుపు ఆసరాగా చేసుకుని లేస్తుంది రాధిక. ప్రియ చేయూత యిచ్చి లేపుకుని వచ్చింది.

"అన్నయ్య యెక్కడికి వెళ్ళారు వదినా?"

"అందరూ కలిసి ఏదో పిక్‌నిక్ ప్రోగ్రామ్ వేసుకుంటున్నారట. వాళ్ళ ప్రిన్సిపాల్ దగ్గరకు వెళ్ళారు."

"నిన్నీ స్థితిలో వదిలి యెలా వెళ్లాడు?" కోపంగా చూచింది.

"అతను వెళ్ళేటప్పుడు బావున్నాను వదినా."

"అలా నిన్ను నీవు మభ్యపెట్టుకో. బావుండ లేదని చెబితే అత నెలాగు ఆగిపోడని తెలుసుగా." కరుకుగా అనేసి, గబ, గబ అదే వీధిలో ఉన్న డాక్టరుగారిని పిలుచుకు వచ్చింది. మోహన్ దగ్గరకు పనిమనిషిని తరిమింది. అతను రాధని పరీక్ష చేశాడు. చిరునవ్వుతో ప్రియ వంక చూచాడు.

"ఆమె గర్భిణిగా ఉంది. జనరల్ వీక్‌నెస్ తప్ప మరేం లేదు. ఫ్రూట్ జ్యూస్ ఇస్తూ వుండండి. ఈ మందులు కూడా వాడండి." ఏదో చీటీ రాసిచ్చాడు.

"థాంక్స్" అతని సాగనంపి వచ్చే సరికి రాధ తలదిండులో ముఖం దాచుకుంది. "దొంగా చెప్పలేదేం?" కిత, కితలు పెట్టింది. ప్రక్కింటి కుర్రాడిని పంపి పళ్లు తెప్పించి. రసము తీసి యిచ్చింది. బాగున్నాను లేస్తానన్నా, కాదు విశ్రాంతి తీసుకోమని వంటింట్లో దూరింది.

"అమ్మా! అక్కడ నుండి అయ్యగారెటో వెళ్లారమ్మా." పనిమనిషి వార్త మోసుకొచ్చింది.

"నీవల్లే వాడిలా తయారయ్యాడు. ఇంత నిర్లక్ష్యమా!"

"వారికి నాఒంట్లో బావుందని సంగతేం తెలుసు? అపార్థం చేసుకుంటున్నారు వదినా."

"లేదురాధా! అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను. స్త్రీ యెందుకింత బేల అవుతుంది. మొగవాడికి అధికారం అంత గడుతుంది?"

"మీరు యెంతసేపు. స్త్రీ. స్త్రీకేదో అన్యాయము జరుగుతుందని అనుకోక పోతే. అన్నికోణాలనుండి. జీవితాన్ని పరిశీలించకూడదూ."


"అంతగా నువ్వు పరిశీలించిందేమిటో? అనాదినుండి జరుగుతున్న కఠిన సత్యము. సీతనంత కష్టపెట్టిన రాముడు ఎవతార పురుషుడా, అంతా పురుషుల ఆధిక్యతను చాటుకునే గ్రంధము పుణ్య గ్రంధం అయిందా? అలాంటి చెత్త అంతా చదివి పాడవుతున్నారు...."

"వదినా!" ఈసారి రాధిక గొంతు తీక్షణంగా ఉంది. "మిడి, మిడి జ్ఞానముతో గ్రంథాలను విమర్శించుట ప్రగతిలో ప్రయాణించటం అనుకుంటే అది మూర్ఖత్వమే అవుతుంది. మంచి చెడు రెండూ ఉన్నాయి. మంచిని మన జీవితాలకు ఆదర్శంగా తీసుకోమన్నారు. చెడుకు చివరకు చివరకు కలిగే నష్టమేమిటో వివరించావు, సీతపై జాలేనా? రాముడు అడవులకు పోవటానికి కారణము కైకకాదూ! ప్రశాంతంగా గడిపే వనవాసాన్ని దుఃఖమయము చేసింది సీతకాదూ! సీతే మాయలేడిని కోరకుంటే అంత ప్రమాదం సంభవించేదా! మాయలేడి అరుపులు విని భర్త శక్తి సామర్థ్యాలు మరిచి మరిదిని పంపి. గొడవ తెచ్చిపెట్టుకోలేదూ! అలా లోతుగా ఆలోచిస్తే చాలా ఉంది."

"అయితే.... అయితే మొగవారి. మోసాలను, పేకాట వ్యాసకాన్ని అన్నిటిని సమర్థిస్తా వన్నమాట."

"సమర్థించటంలేదు. వాస్తవం చెబుతున్నాను. మాకు డిగ్రీలున్నాయని విప్లవాత్మక భావాలతో జీవితాలను పాడుచేసుకోవద్దు. పురుషుడు దినమంతా ఆఫీసులలో, బయట నానా గడ్డి తిని. తెచ్చే జీతం పెళ్ళాం చేతిలో పోస్తాడు. ప్రతిగా చల్లని చిరునవ్వు. సేద తీర్చుకోవటానికి అవకాశం కోరుకుంటాడు. అది కూడా వద్దు, మేము మీకు సమానం , అంటే ఆ జీవితం నరకమే అవుతుంది. పేకాటలో సంసారాలు నాశనం చేసే మొగవారు, చీరల సర్దాలలో స్టీలు పాత్రల, కొత్త సినిమాల మోజులలో సంసారాలు గుల్లచేసే ఆడవారు ఉన్నారు" .

"అదొక్కటేనా ? స్త్రీని పిల్లలు కనే యంత్రంలా వాడుకోవటంలేదూ ! స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అరికట్టటం లేదు. పై చదువులు చదివిస్తున్నారా ? చదివితే తమకు చిన్నతనం అనుకోవటంలేదూ ?" చిన్నగా నవ్వి. లేచి దిండు ఆధారంతో కూర్చుంది రాధ "వదినా ఒక విషయం చెప్పండి మీ



చదువు ఆపాలని అత్తయ్య ప్రయత్నించారా, మామగారా ?"

"యెందుకా సందేహం ! అమ్మే వద్దన్నది ?"

"మరి ? స్త్రీయే, స్త్రీ ఉన్నతిని అరికడుతుందన్నమాట. ప్రతి ఇంటా అదే జరుగుతుంది. స్వేచ్ఛ అంటే యెలాంటిది. నేటి ఆధునిక స్త్రీల గోల యెక్కడా అంటే. అన్నయ్య అర్ధరాత్రి వరకు తిరిగితే తప్పు లేదు ! మేం తిరిగితే ఆటంకమెందుకని అంతేనా ! ప్రకృతి మనకో మహత్తరమైన వరం ప్రసాదించింది. స్వేచ్ఛగా తిరిగిన పురుషుడికి యెలాంటి ముద్రా పడదు. అదే స్త్రీకి స్వేచ్ఛా సంభోగానికి ఫలితము కనిపిస్తుంది. అందుకే కొంత స్వేచ్ఛను అరికట్టారు. వివాహానికి పూర్వమే మనకందరకు తెలుసు, కాపరం చేస్తే పిల్లలు పుడుతారని. అలాంటప్పుడు, పెళ్ళి కాలేదని బాధపడతాము, యంత్రాలమా. పెళ్ళి వద్దూ పిల్లలూ వద్దూ అని అనరేం స్త్రీలు. ఒకవేళ పిల్లలు పుట్టడం ఆలస్యమయితే పురుషుడికంటే స్త్రీయే యెక్కువ బాధపడుతుందేమిటి ? ...." యింకా వాదించబోయింది. కాని ప్రియముఖం కందగడ్డలా తయారవటంతో ఆపేసింది

"ఆపారేం ? కానివ్వండి. ఈ రోజు అన్నయ్య మీకు మొగవాళ్ళంద రిని కూడగట్టుకుని సన్మానం ఏర్పాటు చేస్తాడు."

"అంత విశాల హృదయమున్నది వారికే. మరి మనము అలాంటివన్నీ చేయలేం. నా ఉద్దేశం కూడా వినండి. సంసారానికి స్త్రీ పురుషులు చక్రాల వంటి వారు, ఒకరి బలహీనతలను ఒకరు అర్థం చేసుకుని, ఒకరి సహృదయానికి ఒకరు అంజలులు అర్పిస్తూ గడిపిన నాడే, మనము సుఖిస్తాము, అంతేగాని మొగాడు ఏమే అన్నాడని ఏరా అనలేము. భర్త అనేవాడు వయసులో పెద్దవాడన్న గౌరవముంచినా నయమే." ప్రియంవద ఆలోచనలో పడింది. తనకంటే అన్నింటిలో చిన్న దనుకున్న రాధ తన నోరు మూసి వేసింది. తన వాదంలో యెక్కడో బలహీనత ఉంది.

"కోపము వచ్చిందా వదినా !"

"లేదు ..."

"ఏమిటి రాథా అంత అర్జెంటు ? మనిషిని పంపావట ?" హడావుడిగా వచ్చాడు మోహన్. "ఇద్దరు తగవు వేసుకోలేదు కదా, అలా కూర్చున్నా రేం ?"

"ఏంలేదు అన్నయ్యా. వదిన మొగ మహారాజులను పొగుడుతుంటే వింటున్నాను. బైదిబై కంగ్రాచు లేషన్స్" అన్నది.

"ఎందుకూ ?" అర్థంగాక, సిగ్గుగా తలవంచిన భార్యవంక, ఇటు చెల్లెలి వంక చూస్తూ.

"మీ ఆవిడ వంశోద్ధారకుడిని ఇవ్వబోతుంది. మోహన్ కళ్ళు కాంతిమంతమవుట చూచింది ప్రియ. తాను పానకంలో పుడకలా అక్కడ లేకుంటే పాపం, భార్య పాదాలు ఒత్తేవాడేనేమో అనుకుంది కసిగా.

"అంతేనా. ప్రియా ఒక కప్పు కాఫీ ఇవ్వవూ ?" ప్రాధేయపడినాడు. ప్రియంవద అటు వెళ్ళగానే, ఇటు రాధను తన బాహువుల్లో బంధించాడు. ఆప్యాయంగా ముఖమంతా స్పృశిం చాడు.

ఎందుకో అక్కడ ఉండాలనిపించ లేదు. తనను తాను కంట్రోల్ చేసు కోవాలని చేసిన ప్రయత్నం వృథా అయింది.

"అన్నయ్యా ! నేనీ రాత్రిబండిలో అక్కయ్య దగ్గర కెళ్ళిపోతాను."

"అదేమిటి చెల్లాయ్ ! అప్పుడేనా. నెలరోజులు సెలవు పెట్టానన్నావుగా ? మరో వారం అయ్యాక వెళ్దువు గాని."

"వద్దన్నయ్యా. నేను వెళ్ళాల్సిందే" ఆమె ఒకరు చెబితే వినేరకం కాదని తెలుసుకున్నాడు. తలాడించి వెళ్ళి పోయాడు. తను అన్న మాటలకు కోపంగాని వచ్చిందేమోనని తనలాం టివి మనసులో పెట్టుకోకూడదు. ఓ నిశ్చయానికి వచ్చింది ఓ కాశ్మీరు

పిల్కు చీర, జాకెట్టు గుడ్డ తెప్పించి బహుమతి యిచ్చింది. బావకు టెలి గ్రామ్ యిచ్చారు.

ఫస్ట్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లో కూర్చుంది. తన చుట్టూవున్న ప్రయాణీకుల్ని గమనించింది. ఒకవైపు ఒక అయ్యంగార్ కుటుంబం కూర్చుంది. మరోవైపు ఒకతను ముసుగుబెట్టి హాయిగా నిదురబోతున్నాడు. నెమ్మదిగా, తను చేసింది నిజమా అని ఆలోచించింది. అన్న వదినలమీద అలక సాగించిందా! పాపం రాధ బాధపడిందేమో! ఆలోచించగా రాధ చెప్పిన విషయం నిజమేమో అనిపించింది. దానికి సాక్ష్యం అన్నట్టు అరవాయన పిల్లలను తనే నిదుర బుచ్చుతూ, భార్యకు నిద్రాభంగం కలుగనివ్వటంలేదు. ఆలోచిస్తుండగానే యెదురు సీటో పడుకున్నతను ఆవులిస్తూ లేవబోయాడు. అతని కాలు ప్రియంవదకి తగిలింది. ఆమె అతని వంక కొరకొర చూచింది.

"సారీ!" నిర్లక్ష్యంగా అనేసి బాత్‌రూమ్‌వైపు వెళ్ళిపోయాడు. కోపంతో హూంకరించింది. నిదుర రాకపోయినా బెర్త్‌మీద పడుకుంది. అతనువచ్చి చిదంబరంగా, సిగరెట్ కాలుస్తూ పడుకున్నాడు. అతనివంక పరీక్షగా చూచింది. అందగాడు కాకపోయినా, మొగసిరి ఉట్టిపడుతూ ఆకర్షణీయంగా ఉన్నాడు. ప్రియంవద కళ్ళకుమాత్రం రాక్షసుడులా కనిపించాడు.

"ఛీ! మేనర్స్ లేకపోతే సరి. నో స్మోకింగ్ అని బోర్డు యెందుకు పెట్టారు."

అతను ఇటు తిరిగి కళ్లెగరేస్తూ నవ్వేడు.

"మేడమ్! చూడబోతే పంతులమ్మ లా ఉన్నారు. మేనర్స్ పిల్లలకి నేర్పండి" అనేశాడు. మింగేసేలా చూచి ముఖం ప్రక్కకు తిప్పుకుంది. బండి భువనగిరిలో ఆగింది. తలుపు తీసుకుని కిలకిలమంటూ ఓ పాతికమంది యెక్కేసేరు.

"ఇది ఫస్ట్‌క్లాసు రిజర్వ్ కంపార్ట్‌మెంటు" అంది. వారదేం గమనించలేదు.

"ఏమ్మో! ఇది నీ తాతగారిల్లా, మొగుడికో సీటు, పెళ్ళానికో సీటు లే అవతల కూర్చో." ప్రియ తల చివ్వున యెత్తింది. అవతల సీటు మీదున్న యువకుడు తనకేం పట్టనట్టు పుస్తకం లోకి చూస్తున్నాడు.

"నేను లేవను. గార్డును పిలిచి రిపోర్టు యివ్వండి."

"యహా! గసింత జరుగు." ఆమె ప్రమేయం లేకుండానే నెడుతూ కూర్చున్నాడు. కూర్చున్న మనిషిని యాగి చేస్తున్నవారు అటు పడుకున్న మొగ మనిషిని ఏం అనరేం! అతను లేచి కూర్చున్నాడు. ఒళ్లు విరుచుకున్నాడు.

"మీకు అభ్యంతరం లేకపోతే ఇక్కడ కూర్చోవచ్చు"

"నో థాంక్స్." అతనేం మాట్లాడక మళ్ళీ పుస్తకం తీశాడు. ప్రక్కన కూర్చున్న అతను జోగ సాగేడు. ఉండి, ఉండి ప్రియ తలకు తలేసి కొడుతున్నాడు. లాభంలేదని యెదురు సీట్లోకి వెళ్ళి కూర్చుంది. అతను ఠలెత్తి చిన్నగా నవ్వాడు. పుండుకు కారం రాచినట్టు ఫీలయింది. మూతి ముడుచుకుని కూర్చుంది. కళ్ళు మూసుకుపోతున్నాయి.

"ఏమండీ! .... ప్లీజ్ లేవండి." కళ్ళు నులుపుకుని చూచింది. పాపం హాయిగా అతని బెడ్ పై నిదుర పోతుంది. స్టేషన్ సమీపిస్తున్నట్టుంది. అందరూ తలుపుదగ్గర గుమిగూడినారు.

"సారీ " లేచి వస్తువులు సర్దుకుంది. ట్రైన్ ఆగింది. అందరూ దిగాక తొంగి చూచింది. పెట్టెలన్నీ వెతుకుతూ బావ కనిపించాడు.

"బావగారూ! యిక్కడ" అతను త్వరగా వచ్చి సామాన్లు అందుకున్నాడు.

"నువ్విక్కడే ఉండమ్మా. ఈ బండికే నా స్నేహితుడు వస్తున్నాడు. అతన్ని చూచి వస్తాను," బావ రెండడుగులు వేశాడో లేదో. "హల్లో




మూర్తీ...." ఇంతవరకు ట్రైనులో ప్రయాణం చేసిన యువకుడు మూర్తి భుజాలు తట్టాడు.

"వచ్చావుట్రా హరీ!" ఆనందంతో కౌగిలించుకున్నంత పని చేశాడు.

"ఈవిడ నామరదలురా అనసూయ చెల్లెలు."

"ఐసీ! నమస్తే...." ప్రతి నమస్కారం చేసింది. అందరూ బయటికి వచ్చారు.

"ఏం బావా! ఇంకా నీ డొక్కుకారేనా?"

"కాలం యెప్పుడూ ఒకేలా ఉండదు మరదలా." అని దూరంగా నిలిపిన కొత్త కారు తెచ్చాడు.

"మొత్తంమీద ఆడబుద్ధి చూపారు" హరి చిన్నగా నవ్వాడు.

"అంటే?"

"అక్కగారి యోగక్షేమాలకంటే బావగారి కారు మీకు అభిమానమయిందన్నమాట ...." నిజంగానే తన మతిమరుపుకు తిట్టుకుంది. ముందటి సీట్లో యిద్దరు మొగాళ్ళు కూర్చున్నారు. వెనక సీట్లో తను కూర్చుంది.

"అనూ, పిల్లలు బావున్నారా? ముఖ్యంగా అనసూయ చేతివంటలు రుచి చూడాలని వచ్చానురా."

"థాంక్స్. ఆ మాట ఆవిడ దగ్గర సేవ్." ఇరువురూ గల గల నవ్వుతున్నారు. పరాయి మగాడు తన భారవనంత చనువుగా సంబోధిస్తుంటే బ్యాకేం కోపం, అసూయ లేవా? బావగారు అమ్మా నాన్నల క్షేమం అడిగాడు.

"విత్ యువర్ పర్మిషన్ . " సిగరెట్ తీశాడు.

"ఏరా పెళ్ళి పెటాకులు లేకుండా యెన్నాళ్ళు యిలా తిరుగుతావ్?" ఈ సారి మూర్తి గంభీరంగా అడిగాడు.

"ఆ విషయం వదలివేయి. అన్నయ్యను చూస్తే ఈ జన్మలో కాదు కదా మరో జన్మలో కూడా ఆడదాని గాలి భరించలేడనిపిస్తుందిరా" అతను గంభీరంగానే చెబుతూ వెలిగించిన సిగరెట్టు బయటికి పారవేశాడు. మూర్తి టాపిక్ మార్చాడు. కారు ఆగుతుండగానే అనసూయ యెదురు వచ్చి చెల్లెలిని వాటేసుకుంది. పిల్లలు పిన్నిని చుట్టారు.

"హరీ!" చెల్లెలని వదిలి బాధగా చూచింది అనసూయ. "ఎంత మారిపోయావు!" ఆమె కళ్ళు నీటితో నిండాయి.

"నీ అభిమానం అలాంటిది అనూ! వయసు పెరుగుతుందా తరుగుతుందా?'' అతను నవ్వి లోపలికి వచ్చాడు. అందరూ ఇంట్లోకి వచ్చారు. మొగవారిద్దరూ మాటల్లో తేలిపోతున్నారు. అక్కా, చెల్లెలు బంధువులను గూర్చి మాట్లాడుకుంటున్నారు. అన

సూయ కాఫీ కలుపసాగింది.

"అక్కా ! అతనెవరే ! పాపం దుక్కలా ఉన్న మొగాయిన్ని చూసి కంట తడిపెట్టావేమిటి ?"

"నీకు తెలియదు ప్రియా ! అతను యెంత అందంగా చలాకీగా వుండే వాడని. అన్న పెళ్ళని తెలిసి యెంత సంబరపడిపోయాడో. రెండు నెలలు కాపరం చేసిన వదిన, పత్యక్ష నరకం చూసి విడాకుల కోసం దావా వేసింది. ఆ అవమానం భరించలేక మతి చలించింది. అతన్ని పసివాడిని సాకినట్టు సాకుతున్నాడు. ఏ దేవతలు కరుణించారో, ఇలా వచ్చాడు. ఆఫీసు తప్పితే మరో చోటికే వెళ్ళడు.

"అతని అన్నగారి తప్పే వుందా చ్చుగా"

"ఉందొచ్చు" అన్నది. చెల్లెలితో వాదిస్తే హరి యెక్కడ వింటాడో, అతను వాదంలోకి దిగితే కష్టమని కాఫీ తీసుకుని బయటకు వెళ్ళింది. వారం రోజులు ఉత్సాహంగా గడి చాయి. అక్కకు జరిగే అన్యాయం చూసి బావను చివాట్లేసే తరుణ మెప్పుడూ రాలేదు. హరి రెండు మూడు రోజులు అనంతగిరి శానిటోరియమ్‌కు వెళ్ళి డాక్టరు స్నేహితునితో గడిపి వచ్చాడు.

అర్థరాత్రి మెలుకువ వచ్చింది. బాత్‌రూమ్‌కెళ్తూ, హాల్లోకి తొంగి చూచింది కిటికీ దగ్గర కూర్చున్న ఆకారం చీకట్లో కనిపించింది. సిగరెట్టు వాసన వేస్తుంది. దగ్గరవచ్చే టప్పుడు పరీక్షగా చూసింది. అతను హరి అని తెలిసిపోయింది. "పిచ్చి మానవుడు, చీకట్లో ఏం చూస్తున్నాడో" అనుకుంది. ఇంతలో అనసూయ లేచి రావటంతో వెనక్కు తప్పుకుంది.

"హరి !" మృదువుగా పిలిచింది. రాత్రి అంతా ఇలా కూర్చుంటే ఆరోగ్యం పాడవదూ ?"

"నువ్వు నిదురపోలేదా ? ఏమిటో అను యెక్కడికయినా పారిపోదాం అనిపిస్తుంది."

"గొప్ప పనే. మూర్తిగారిని లేపనా ?" ఆమె మాటకు జవాబు యివ్వకనే లేచి తన కేర్పాటు చేసిన గదిలోకి వెళ్ళిపోయాడు. ఆ తరువాత ప్రియ చాలాసేపు ఆలోచిస్తూ వుండిపోయింది. పురుషుడు వల్ల స్త్రీయే బాధలకు గురి అవుతుందని తెలుసు గాని, స్త్రీ వల్ల పురుషుడు బాధపడటం మొదటిసారి చూచింది. రాధ మాటలు గుర్తుకువచ్చి నవ్వింది.

అక్కకు సాయంచేస్తూ, పిల్లలకు మొగవారికి కావల్సినవి అందిస్తుంటే అతనితో కాస్త ముభావం వదిలి మాట్లాడకల్గుతుంది. కాఫీ అందించినా, నెయ్యి వడ్డించినా 'థాంక్స్' అంటాడే తప్ప కళ్ళెత్తి సూటిగా ప్రియవంక చూడడు, అది చాలా అవమానకరంగా భావించింది.

హరి స్త్రీలనుగూర్చి ఆలోచించటం మానుకుని చాలా రోజులు అయింది. చక్కని శిల్పంలా కన్పించే ప్రియనుగూర్చి ఆలోచించకుండా వుండలేకపోతున్నాడు. ఇప్పుడతనికో కొత్త సమస్య యెదురయింది. మూర్తి దంపతులకు, పిల్లలకు బట్టలుకొని పండుగనాడు బహుమతి యివ్వాలనుకున్నాడు ప్రియంవదకిస్తే ఏమనుకుంటుందో! ఇవ్వకపోతే అవమానంగా భావిస్తే! సిగరెట్ వెలిగించాడు.

కాఫీ తెచ్చి బల్లమీద పెట్టింది ప్రియ.

"థాంక్స్ ఇప్పుడే అనుకుంటున్నాను ఓ కప్పు వేడి కాఫీ కావాలని...."

"మీకు మేనర్స్, ఇంగ్లీషువచ్చని తెలుసుగాని ఆ థాంక్స్ దాచుకోండి." చరచరా బయటికి వచ్చింది. చిన్నగా నవ్వుకున్నాడు. మరురోజు ఫలహారం అందిస్తూ, కొరకొర చూచింది.

"ఆడదంటే ఆట వస్తువా? అలా కళ్ళు పెద్దవిచేసి చూస్తారేం?"

"మరీ బావుంది! మీరు నావంక చూస్తున్నారనే, నేను యెటుగా ఊహించుకుని మాటలు మిగలటం అంత మంచిదికాదు." ఇంత సూటిగా తనను విమర్శించినవారెవరూ లేరు. ఆ రోజంతా అతను కళ్ళెత్తి చూడలేదు. అదో బాధగా ఉంది. ఆ సాయంత్రం అందరూ కలిసి రవీంద్ర భారతిలో కుమారి శ్రీలత ప్రోగ్రామ్ వుంటే వెళ్లారు. హాలు కిటకిటలాడుతోంది. తలా ఒకచోట సీట్లు దొరికాయి. హరి నాలుగు కుర్చీల కవతల ప్రియంవద కూర్చుంది. "పాపం నూతన దంపతుల్లా వున్నారురా. లేవండి పాపం. రండి" వాళ్ళు యిటు మార్చుకుని, హరికి ప్రియప్రక్కని సీటు యిచ్చారు. ఆమె పచ్చని ముఖం టమోటో పండు రంగుకు రావటం హరి గమనించాడు. ఆమె ప్రక్కన కూర్చున్నాడు. అతను డాన్స్ చూస్తున్నాడు. ప్రియ అతన్ని చూస్తుంది. సంపూర్ణ పురుషత్వం నింపుకుని ప్రక్కన కూర్చున్న హరిని చూస్తుంటే, యెంత కష్టతరమైనా సరే వివాహం చేసుకోవాలనిపించింది. తీవిగా ఒక ప్రక్కకు ఒరిగిన అతని విశాల వక్షస్థలంలో విశ్రమించాలనిపించింది. ఈ రోజులలో నాట్యతారలు చాలా పొదుపుగా బట్టలు వాడుతారు. అలా నాట్యం జరుగుతుండగా, యెవరో లైట్స్ ఆఫ్ చేశారు. అప్పటికే నాట్యతార అంగాలను శల్య పరీక్ష చేస్తున్న యువకుడు మైమరచి చీకటేకదా అని ప్రియ భుజాలను చుట్టాడు. అరవబోయి లేచింది. అప్పటికే లేచినిల్చున్న హరివైపు తూలిపోయింది. అతను పడిపోకుండా పట్టుకున్నాడు.

"భయపడ్డారా?" మృదువుగా అడిగాడు.

అతని స్పర్శలోని మధురిమను అనుభవిస్తూ, నిలువలేనట్టు అతని చేతుల్లో వాలిపోయింది.

"నేనిక్కడే ఉన్నాను భయం దేనికి కూర్చోండి." కుర్చీలో కూర్చోబెట్టాడు. మైకం వదలిపోయింది. తనేనా యింత అబల అయింది? హాల్లో కేకలు, ఈలలు వినిపించాయి. లైట్లు వెలిగాయి. ప్రక్క కుర్చీలో కూలబడి ఆదుర్దాగా చూస్తున్న హరి కనిపించాడు.

"అది కాదండి ఈ ప్రక్కన ఉన్నాయిన పైన చెయ్యివేశాడు. చాలా భయం వేసింది."

అతని వంక చూచాడు హరి. అతనే క్షమార్పణ చెప్పుకున్నాడు. మిగిలిన కాలమంతా ప్రియ మనసే నాట్యం చేసింది.

మరురోజే నరకచతుర్దశి. దినమంతా తిరిగి సాయంత్రం చేతినిండా ప్యాకెట్లు తీసుకుని వచ్చాడు హరి. అప్పటివరకు తను తెచ్చిన బట్టలు నచ్చాయో, లేదో అని అందరికి చూపుతున్న మూర్తి తన కొట్టు కట్టిపెట్టాడు.

"ఏరా ఇంతాలస్యం?"

"మరి హైద్రాబాద్, సికింద్రబాద్ అన్నీ గాలించాను."

"నాతో చెప్పకూడదూ! యిరుపురం కలిపి చేసేవాళ్ళం షాపింగ్"

"నాకు మరొకరితో కలిసి చేయటం సుతరాము గిట్టదురా." అందరికి కాఫీ కలిపింది అనసూయ పిల్లలకు చెరో ప్యాకెట్టు యిచ్చాడు. సంతోషంగా గంతులు వేశారు.

"అమ్మా! నాన్న తెచ్చిన వాటికన్నా బాబాయి తెచ్చినవి బావున్నాయ్"

"ఆ దెలాగు తెలుసులెండి" మూర్తి నవ్వాడు. మూర్తికి, అనసూయకిచ్చాడు, ప్యాకెట్లు. ప్రియంవద ముందుకు నెట్టి సంకోచంగా చూచాడు.



"ఇది మీకు "

"నా కెందుకు?"

"యెందుకేమిటి ప్రియా! పండుగకు స్నేహితులకు ఆత్మీయులకు బహుమతులివ్వరా ఏం?" అనసూయ అడిగింది. ప్రియ మనస్తత్వము. హరి మనసెరిగినదాయె యెలాంటి అభ్యంతరం లేకుండా ప్యాకెట్టు తీసుకుని గదిలోకి వెళ్ళిపోయింది. బావగారు తెచ్చిన చీర ఖరీదు బాగా పెట్టినారంగు అంతగా నచ్చలేదు. ఇది పట్టులా పాము కూసములా మెత్తగా ఉన్న క్యాలిసింథ్ చీర. ప్రియకిష్టమైన లేత నీలంలో తెల్లని పువ్వులు యెంతో అందంగా ఉంది. హాల్లో మూర్తి హరి గట్టిగా వాదించుకుంటున్నారు.

''నువ్వు ఇలా ఉండిపోవటం వల్ల మీ అన్నకు, అమ్మకు జరిగే మేలు ఏమిటో నాకు తెలియటంలేదు హరీ."

"మేలు జరుగదని తెలుసుగాని, నా వివాహము వల్ల కీడు మాత్రం జరుగుతుందని తెలుసు."

"అందరి స్త్రీలను ఒకేలా అంచనా వెయ్యకు."

"అంచనా నేను వెయ్యటం ఏమిటి అది నిజము." అన్నాడు విరక్తిగా. ఆ క్షణం ప్రియకు విపరీతమైన కోపం వచ్చింది. స్త్రీలను గూర్చి అతను అంత కచ్చితమైన అభిప్రాయము వెలిబుచ్చటం సహించరాని విషయం. అది తప్పని చెప్పాలనిపించింది. ఏ మూలనుండో అతని పట్ల జాలి కలిగింది. అతన్ని చేపట్టి అతని అభిప్రాయం తప్పని నిరూపిస్తే....! ఛీ ఛీ. తనేం ఆలోచిస్తుంది?

ఆ రోజు దీపావళి. అక్కా, చెల్లెళ్ళు దీపాలు అలంకరించారు.

"అనసూయా! శేఖర్ యింట్లో లక్ష్మీపూజ ఉంది మరచిపోయావా?" హడావుడిగా పిల్లలను తయారుచేసింది.

"ప్రియా! నువ్వూ రారాదూ."

"యెందుకక్కా! అందరూ తలొక మాట అంటారు. నా పెళ్ళి కాకపోతే ఈ జనానికేం తొందరో!"

"బావుంది. మనం సంఘ జీవులం." నవ్వింది. "పోనీలే మాకు ఆలస్యం అయితే మూర్తి రాగానే వడ్డించవే.''

"ఆ అతను అడిగితే అలాగే వడ్డిస్తాను," అన్నది నిర్లక్ష్యంగా. వారంతా వెళ్ళిపోయారు. పని కుర్రాడు బయట

---

● విలేఖరి (సినీమాతార రజనితో) : మీరు అతి స్వల్పకాలంలోనే అవలీలగా తారాపథాన్ని ఎలా అందుకోగలిగారు?

రజని : నేను ఒళ్ళు దాచుకోకుండా చేసిన కృషివల్ల.

పిల్లలతో చేరి ఎపాకాయలు కాలుస్తున్నాడు. కాంపౌండు గోడ కానుకుని వినోదం తిలకిస్తూంది ప్రియ. బయట నుండి వచ్చిన హరి ముగ్ధుడై ఆమె వంకే చూడసాగేడు. రవ్వల దిద్దుల కాంతి చెవులపై పడి రంగు, రంగులుగా మారి పోతుంది.

"అందమైన స్త్రీ, అపురూప లావణ్యం" అనుకున్నాడు. గేటుకు రెండో వైపు అలాగే నిల్చున్నాడు. 'అమ్మా' అన్న ఆర్తనాదం విని ఈ లోకంలోకి వచ్చాడు. పవనుని ప్రతాపానికి కదలాడిన జ్యోతి ముద్దుగా ప్రియ కొంగు ముద్దు పెట్టుకుంది. హరికి తోచిన ఉపాయం వస్త్రాపహరణమే. ప్రాణంపోయిందే అనుకున్న ప్రియ పరికిణాలో తనను పరికించుకుని ప్రాణం లేనట్టే తూలి పోయింది. ఆమెను ఆమాంతం [illegible]తో ఆమెను గదిలోకి చేర్చి మంచముపై పడుకోబెట్టాడు. నిండుగా బ్లాంకెట్టు కప్పాడు.

"ఏం మీకు [illegible] లేదనే అనుకుంటాను. భయపడ్డాను అంతేకదూ!" అవునన్నట్లు తలాడించింది.

"[illegible] కాఫీ తెస్తాను ఉండండి." అతనే స్వయంగా కాఫీ తెచ్చాడు. త్రాగింది. కృతజ్ఞతాపూర్వకంగా చూచింది. అతని చూపులలో [illegible] తన చూపులను దింపుకున్నది. అతను [illegible] లాక్కుని [illegible]డు. ఒకనిమిషం అతని కౌగిలిలోనున్నది. ఆ అనుభూతి మరపురానిది. తలెత్తి అతని వంక చూచింది. అతను నిర్వికారంగా పేపరు చూస్తున్నాడు. మరొక్కసారి అతను బాహువుల్లో ఇమిడి పోవాలన్న బలమైన కోర్కె కల్గింది.

"ఏమండి పని కుర్రాడిని పిలుస్తారా?"

"యెందుకు?" అతనిటు తిరిగాడు.

ఆమెకళ్ళలో నీళ్లు తిరగటం చూశాడు.

"ఛ. ఛ. మీరేదో గట్టివారనుకున్నాను. యింత జేల మనసు గల వారా." మృదువుగా ఆమె కన్నీరు ఒత్తాడు. అతని చేతులు అలాగే చెంపల కాన్చుకుని కళ్లు మూసుకుంది.

"లేచి బట్టలు మార్చుకోండి." మృదువుగా తన చేతులను విడిపించుకున్నాడు. అతను బయటికి పోగానే లేచింది. చెదిరిన ముంగుర్లు సరి చేసుకుని, బొట్టుదిద్దుకుని హరి బహూమతిగా యిచ్చిన చీర కట్టుకుంది. అతని స్పర్శలాగే ఆచీర గిలిగింతలు పెట్టసాగింది హాల్లో [illegible]ంది సోఫాలో వెనక్కువాలి సిగరెట్టు చేత్తోపట్టుకుని ఆలోచిస్తున్న ఆమూర్తిని దూరం చేసుకో[illegible]ననిపించింది. వెళ్ళిఅతనికి మోకరిల్లింది.

"ఇదేంపని?" సిగరెట్టు దూరంగా గిరటువేసి [illegible]ళ్లు వెనక్కు లాక్కున్నాడు.

"నూతన వస్త్రాలు ధరించినప్పుడు పెద్దలకు నమస్కరించటం అల

"వాటు" అతను అవాక్కై, నీలాకాశంలో తెల్లమబ్బుతునకలా మెరిసిపోయె ఆమెనే చూడసాగాడు ఆమెకు లేవాలని లేదు తన ప్రాణాన్ని కొన్ని క్షణాల క్రితమే కాపాడిన పురుషుని ముందు నమస్తము అర్పణ గావించాలని ఉంది

"ఔరా! యెంతటి ఘనుడవు! పురుషద్వేషిని అనబడే మామరదలిని పాదాక్రాంతురాలిగా చేసుకున్నావు." నవ్వుతూ మూర్తి రాగానే యిరువురు ఉలికి పడ్డారు. ప్రియ గదిలోకి పారిపోయింది.

"ఏమండీ...." వెనుకాలే అనసూయ వచ్చింది.

"ఏం లేదు అనూ! మీచెల్లెలు దీపావళిలో దీపంగా వెలుగొందాలని చేరువుగా వెళ్ళి బావగారు బహూకరించిన కొత్తచీర కాల్చుకుని కంగారు పడుతూంది." హరి జవాబు చెప్పాడు. ఆమె హడావుడిగా గదిలోకి వెళ్ళిపోయింది.

"కంగ్రాచులేషన్స్‌రా." భుజము చరిచాడు.

"థాంక్స్." చిరునవ్వుతో స్వీకరించాడు. అందరూ ఆనందంగా భోజనాలు చేస్తున్నారు.

"కార్తీక మాసంలో ముహూర్తాలున్నాయేమో చూడమని మీనాన్నగారికి రాయాలా మరదలా!" మూర్తి నవ్వాడు.

"ఏమిటండీ!" అర్థం కాక చూచింది ప్రియ. హరి తలలు వంచుకున్నారు.

* * *

"ప్రియా! ఎవరొచ్చారో చూడు." బయటినుండే కేకవేశాడు హరి. హరి అన్నగారి పక్క దుప్పట్లు మారుస్తున్న ప్రియ త్వరగా బయటికి వచ్చింది. హరి వెనకాలే మోహన్ వస్తున్నాడు. ఆమెముఖం ప్రసన్నంగా మారిపోయింది.

"అంతా కులాసా అన్నయ్యా. వదిన, పాప బావున్నారా" ఆశ్చర్యంగా చెల్లెలిని చూచాడు. గంభీరంగా, పెద్దతరహాగా ఉన్నది.

"మీ చెల్లెలు మాట్లాడిస్తూంటే అలా గుడ్లు వెళ్ళబెడతావేమయ్యా బావా!" హరి భుజం చరిచాడు.

"అంతా బావున్నారమ్మా" అన్నాడు. భోజనాలు అయ్యాక తనొచ్చిన పని చెప్పాడు మోహన్ పండక్కి హరిని, భార్యను పిలుచుకుపోను వచ్చాడట. ఒక్కసారి గతించిన దీపావళి మదిలో మెదిలింది ప్రియకు. చిన్నగా నవ్వుకుంది.

"అమ్మా ప్రియం వదా!" ప్రక్క గదిలోనుండి గంభీరమైన పిలుపు వినిపించింది. ప్రియ వెళ్ళిపోయింది.

"ప్రియ నిజంగా మాయింట్లో దీపం వెలిగించిందనే చెప్పాలి బావా అన్నయ్య మామూలుగా ఆఫీసుకు

వెళ్ళి వస్తున్నా దంటే అది ఆమె చలవే. స్త్రీలంతా ఒకేలా ఉండరని పాఠం నేర్పింది."

"పురుషులంతా ఒకేలా ఉండరని మీవల్ల అది నేర్చుకుందేమో!" నవ్వాడు మోహన్.

"ఏమోయ్ కులాసా?" హరి అన్నగారు పరామర్శించారు. ఆయన కంటికి మరదలో దేవత. రాత్రి పడుకుంటుండగా ప్రియ మోహన్ దగ్గరికి వచ్చింది.

"ఈసారికి నువ్వూ, వదినా అమ్మ దగ్గరకెళ్ళి పండుగ చేసుకోండి అన్నయ్యా. బావగార్ని అత్తయ్యను ఆస్థితిలో వదిలి రాలేను."

"బావుంది, నువ్వు లేనప్పుడు పండుగ గడువలేదా?"

"అది వేరు. నన్ను అర్థం చేసుకో." ప్రాధేయపడింది.

"ఫరవాలేదమ్మా. నీవు సంతోషంగా ఉంటే అదే చాలు."

"మీవాళ్ళు బాధపడరా ప్రియా!"

"వెళ్ళితే మీరు బాధపడరా?" నవ్వుతూ అతని వంక చూచింది. ఆరాధనాపూర్వకంగా ఆమెను చూచాడు.

"హరీ ... ఇదినీకు, ఈ చీర మరదలికి.... ఇది అమ్మకు." సంతోషంగా హరి అన్నగారు ప్రసాద్ ప్యాకెట్లు యెవరివి వారికిచ్చాడు. అందరూ నూతన వస్త్రాలు ధరించారు.

ప్రియ అత్తగార్కి నమస్కరించి, బావగారి గదిలోకి వెళ్ళి పాదాభివందనము చేసింది.

"నిన్ను దీవించేందుకు నాదగ్గర పదజాలమే లేదమ్మా. మా యింటిని నీకాంతితో నింపావు. మాహృదయాలను నీప్రేమతో పవిత్రం చేశావు." ఆమె తలపై చేయివేశాడు ప్రసాద్.

"అలాఅని తప్పించుకోవద్దు బావగారు. మీదగ్గరో వరం కోరాలని."

"పిచ్చితల్లీ అందరికీ అన్నీ యిచ్చే దానివి నీవమ్మా. నాదగ్గరేం ఉంది?"

"ఉన్నదే అడగనా?"

"కాదంటానా అమ్మా."

"మనసు ఎంత పవిత్రంగా ఉన్నా లోకం ఏమో ఊహిస్తుంది బావగారూ. నాకు ఈ పుట్టింటితో ... కావాలి." ప్రసాద్ ముఖం గంభీరంగా మారిపోయింది. గదిలోకి వస్తోన్న హరి గుమ్మంలోనే ఆగిపోయాడు. ... హృదయం వేగంగా కొట్టుకుంది.

"సాహసాన్ని మన్నించండి బావగారూ...."

"సాహసం కాదమ్మా... ... నాకలాంటి ఆశలేదమ్మా."

"నాకోసం...."

"నన్నెప్పుడేం అడక్క ప్రయాణం పదా. నా మనసుకు నచ్చచెప్పుకున్నాను, నీకోర్కె మన్నించా..."

అతను ఆరాటంగా నుదురు దుద్దుకున్నాడు.

"సంతోషం" మరోసారి నమస్కరించి బయటకు వచ్చింది.

"ప్రియా...." హరి గొంతులో అనురాగం, ప్రేమ, గౌరవము అన్నీ తొణికిసలాడేయి."

"రండి...." అతని చేయిపట్టి బయటికి తీసుకుపోయింది. అతనికి యింటా బయటా అంతా వెలిగిన ప్రమిదలే కనిపించాయి.

"ీ సమాన హక్కుల పోరాటం. స్వాతంత్ర ఉబలాటం యెక్కడికి పోయాయి ప్రియా?"

"హరిగారి ప్రేమలో కరి పోయాయి. ప్రకృతిలో స్త్రీ పురుషునికి, పురుషుడివల్ల స్త్రీ కష్టాలు సుఖాలు ఉన్నాయి అది అ చేసుకుంటే బాధే లేదు. ఒకరి క లనే భూతద్దంతో చూస్తేనే సమస అన్నది. అతని భుజముపై తల అ

"నేను ధన్యుణ్ణి ప్రియా." మి మిలలాడే కళ్ళతో భార్య వంక తి చూచాడు.

●●


# ఇంప్‌కాప్స్‌లో సమస్తమూ యంత్రాలచే

## నిర్వహించబడుతున్న

కాగా ఇంప్‌కాప్స్ నికార్సు

ఆయుర్వేద, సిద్ధ, యునా

మందులకు పెట్టినది పే

దేశీయ వైద్యులు కొందరుచేరి 1944వ సంవత్సరంలోనే సహకార పద్ధతులపైన ఒక ఫార్మశీని స్థాపించారు నికార్సయిన ఆయుర్వేద, సిద్ధ, యునానీ మందులను తయారుచేయడం, దేశీయ ఓషధులలో పరిశోధనలు సాగించడం, ప్రాచీన భిషగ్వరుల సూత్రాలను ప్రామాణికం చేయగం ఈ సంస్థ లక్ష్యాలు. భవిష్యత్తుపైన పరిపూర్ణ విశ్వాసంతో పురోగమించి, ఇప్పుడు పూర్తిగా అధునాతన పద్ధతులపై యంత్రాలతోనే మందులను తయారు చేయదం సాధించి, ప్రజలకు సేవ జేయడానికి అర్హత సంపాదించుకున్నాము ప్రజలను ఆరోగ్యవంతులనుగాను శక్తిమంతులనుగానుచేసి, దేశాన్ని సౌష్ఠవం చేయడానికి ఇంప్‌కాప్స్ సహాయపడుతున్నది.



IMPCOPS

ది ఇండియన్ మెడికల్ ప్రాక్టీషనర్స్
కో-ఆపరేటివ్ ఫార్మశీ & స్టోర్స్ లిడ్.,
లాటిస్ బ్రిడ్జ్ రోడ్, అడయార్, మద్రాసు-20
పెద్ద కెమిస్టులవద్ద, పెద్ద మందుల దుకాణాలలోను లభ్యం కాగలవు.

ఇతర ఆఫీసులు తాదేపల్లి పోస్టు గుంటూరుజిల్లా ఆంధ్ర ప్రదేశ్
20/320 ఏ పెదిభొట్లవారి వీధి గవర్నరుపేట విజయవాడ 2
19 వైశ్య హాస్టల్ బిల్డింగ్స్ వీర సావర్కర్ రోడ్డు హైదరాబాదు 27